Reg. No. 757.

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 17 { 1925 సం॥ అక్టోబరు నెల } సంచిక 7

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry.

రాజపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, కస్థల.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

౨ బోకరాజు పరాంకుశరావు దేశముఖు గారు. యాదవరం.

౩ రామశింగు గారు- నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.

పోషకులు.

౧ ఎనచంద్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.

౨ రాజా వెంకటాద్రిస్వారావు, బహదరుగారు, వుయ్యూర్యారయెస్టేటు.

౩ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావు గార్లు, హింగోని

౪ తంగెడ నరసింహారావు గారు, కరణం, మోర్జంపాడు.

౫ శ్రీరామయ్యాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.

౬ లింగాల వెంకటరెడ్డి దేశముఖు గారు, కుందవరము

౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలు గారు, న్యాలపోగుల

౮ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖు గార్లు- నారాయణపురము

౯ కె. లక్ష్మణసింగు గారు, జోనగాం

౧౦ నెల్లుట్ల నరసింహారావు గారు, జోనగాం

౧౧ రంగాచార్యులు గారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె

౧౨ టేకులపల్లి కృష్ణారెడ్డి గారు, కేశవాపురము

౧౩ పిశుపాటి వెంకటరాయశర్మ గారు, కరవది

౧౪ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడు గారు, కారంచేడు

౧౫ యార్లగడ్డ రంగనాయకులు నాయుడు గారు, కారంచేడు

౧౬ తడిసిన గోపాలరెడ్డి దేశాయి గారు - దొంతి

౧౭ గూడూరి వీరసాంబశివరావు దేశపాండ్యా గారు, మానకొండూరు

౧౮ బొట్లపల్లి జగన్నాథరావు దేశముఖు గారు, అశ్వారావుపల్లె

సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి గారు, చెన్నపట్టణము.

౨ బుడంపాటి సుబ్బయ్య గారు, మర్చంట్, కాకినాడ

౩ శ్యామాపంతుల వెంకటేశ్వరరావు గారు, ప్లీడరు, సిరిసిల్ల.

అభినవసరస్వతి.

సంపుటము ౧౭ { జ్ఞానపాదు. క్రోధన సం॥ ఆశ్వయుజమాసము }

హిందూబాంధవి 25-9-1924.

శ్రీకావ్యకంఠ గణపతి శాస్త్రిగారి గడబిడ.

(బ్ర॥ శ్రీ॥ ఇంగువ శివయ్యగారు)

బ్రహ్మశ్రీ చెనులవారు, వారియస్పృశ్యతానివారణ ఖండన వాదమును నాలుగైదుపుటలలో ముగింపఁగా మనకావ్యకంఠగారిరువది పుటలు వారిమండనముతో నిండించిరి. 'మాపంచాంగం బాపనయ్యె గట్టివాఁడే శాస్త్రుల్లోరూ!' అని రెడ్డిగారి మెప్పువడయుటకై పండితుఁడుగాని పౌరోహితుఁడు పన్నినయుక్తియే కావ్యకంఠగారి వ్యాససారాంశ మనవలసి వచ్చినందులకై కుందువాఁడను. ఎట్టివారైనను వారు పట్టినది మునఁగకొమ్మ యైనపు డిట్టిపాట్లె ఘటిల్లును. అస్పృశ్యతా నివారణ విషయకముగా, గోదావరీమండల సభాధ్యక్షులై తా ముపన్యసించినదానిని చెనులవారు ఖండించుటంజేసి తామీయస్పృశ్యతానివారణ మండనమునకుం గడంగిరఁట. స్పృశ్యత కూడదని ప్రత్యేకముగా నేవా రేమి వ్రాసినను దాముజోక్యముగొని యుండరఁట. ఏకారణముననో సభాధ్యక్షులై తామాడిన యాడికో లోడిపోకుండుట కయ్యె వీరివ్యాసముగాని, విధినిషేధములు నిర్ణయించి లోకానుష్ఠేయముగాఁ జేయుటకుఁగాదని కావ్యకంఠగారి వ్యాసోపసంహారవాక్యసారాంశమైయున్నది.

జన్మచే జాతు లేర్పడవనియు, తలిదండ్రుల సమ్మతిగొని, బ్రాహ్మణి చండాలునిఁ జేపట్టినను నిర్దోషురాలేయనియు నర్థముగా వీరు వ్రాసిరి. స్మృతులు ప్రమాణములుగావని తమ వైషమ్యమును వేనోళ్ల వెల్లడించిరి. ఇయ్యది శ్రీదయానందసరస్వతిగా రాదేశికులుగాఁగల

యార్యసమాజమువారి సిద్ధాంతములు. ఆర్షమత మంతరించి, హైందవులకెల్లర కాయార్యసమాజమత మనుష్ఠేయమైనపుడే కావ్యకంఠగారి సంస్కరణము లనుష్ఠేయములు గావలసియుండును.

స్మార్తపౌరాణిక విద్వేషమే వీరి యన్యోన్యాశ్రయ దోషభ్రాంతి హేతువు.

సంకీర్ణమే బహిష్కార కారణమని స్మృతులు ఘోషించుచున్నవి. మఱేకారణముచేతనో బహిష్కరణము రాలేదు. జాతివైషమ్య దోషమైనచో నింతకంటె నీచతరవృత్తివారై యేవగింపుఁ దనమున నుండు నెఱుకల, యేనాది జాతులకు లేని బహిష్కరణము వీరికేల గలిగినది? వ్యవసాయాది కృత్యములకు, వీరివలె వారున్నతజాతుల కుపయోగించుటలేదు. వారికంటె వీరు నాగరకులుగాఁ గూడనున్నారు. అటులున్నను, నాంగ్లచరిత్రల ననుసరించియు, వీరి బహిర్వాసిత్వ మిప్పటి కించుమించు రెండువేలసంవత్సరముల నుండియు నాచారమైయున్నది. సముద్రగుప్తుఁడు రాజ్యముసేయు కాలమున నీపంచములు వీధులందుఁ బోవునపుడు చేతికఱ్ఱ నేలతట్టుటయు, సమీపింపఁగూడని జాతులవారు తొలఁగిపోవుటయు నాచారమైయుండెనని చైనాదేశీయబౌద్ధుఁడు వ్రాసియున్నటులు విన్సెంటు స్మిత్తుగారి హిందూదేశ చరిత్రయందుఁ గలదు. శ్రీజగద్గురు శంకరులవారి దినములలోఁగూడ నీయాచారమున్నందుననే చండాలుఁడుగాఁ దోచిన వానిని దొలఁగి పొమ్మనుటకుఁ గారణమయ్యెను. ఆచండాలుఁడు సర్వేశ్వరుఁడై మనీషా పంచకమునకుఁ బ్రసక్తిగలిగిన యుద్దేశ్యము వేఱు. సంకీర్ణులుగారను కావ్యకంఠగారియందే వారివాద నిరూపణభార మున్నది. బహిష్కరణము సాంఘికాచారసంబంధమైనదిగాదు. మూలకారణ మన్వేషించియే మన్వాది మహర్షులు, నిషేధము నిర్ణయించిరి గావున, వీరి కారాగారబద్ధుని సాదృశ్యము సంగతముగాదు. వర్ణాశ్రమ ధర్మములు పాటింపని

ప్రభుత్వము, పని లేదను పండితులు, పాపము బయలుగానియ్యని ప్రజలు కాలమహిమచేఁ బ్రాపింపక, స్వదేశీయ ప్రాచీన ప్రభువులు, లోకకల్యాణమునుగోరు మహర్షులు, పండితులు, పాపభీరువులైన ప్రజలు నేడుండుచో బ్రాహ్మణీ శూద్రజాతిం జేర్చవలసిన వారిసంఖ్య తేర్పడి లోకమున నట్టి ప్రసిద్ధి యుండియుండును. ఆపస్తంబునివఱకు నీప్రసిద్ధి యేగాక కుండక గోళక శూద్రోత్పన్నాదిప్రసిద్ధియు నుండెను. ఈప్రసిద్ధి పాటింప నేరకున్నామని సాంఘికముగా వేఱైయున్న ప్రసిద్ధిని మాఱుంపఁ జూచుట సనాతనధర్మము గాదు. ఇప్పుడు బ్రాహ్మణిశూద్రజాతిత్వ హేతువులైనవారు రహస్యవర్తనులైయున్న నది వ్యక్తులకు సంబంధించినదై యాపాపమునకు వారే బద్ధులైయుందురు. సాంఘికము గానేరదు.

బీజ స్వభావమూలకమనియే శాస్త్రకారులు వీరికి బహిర్వాసిత్వము విధించి జీవనోపాయ వృత్తులుగూడఁ గల్పించిరి. పాలలో విషము గలిసినఁ బాఱబోయుదురేకాని, యెట్లో వడియగట్టి వాడుకొనరు. ప్రతిలోమజాతి, తదుత్పత్తి కారణమైన స్త్రీపురుష జాతులకంటె దూష్యమనుట భౌతికులైన ప్రత్యక్ష వాదులుగూడ నంగీకరించునదైయున్నది. సున్నము పసుపు గలిపిన దానితెలుపు దీనిపసుపు లేని రక్తవర్ణముగల ప్రత్యేకపదార్థమేర్పడుచున్నది. బ్రాహ్మణ శూద్రోభయ స్వభావము గాన్పింపమి సంకీర్ణులు గారనుట సహేతుకము గానేరదు. ప్రతిలోమ పతితోత్పన్నులు ప్రాయశ్చిత్తార్హులుగాని పతితులేయని శాస్త్రవాదముగాని, నేఁటిపంచములందఱు మొదటిపతితులనిగాదు. మృతచేలధారణము వీరికి లేదనుమాట లోకానుభవము లేనిమాట. కొండదిగి యేపల్లెకువెళ్ళి విచారించినను, ఆంధ్రులయిన వీరికి విషయము తెలియవచ్చును.

వాదార్థము, సంకీర్ణులు శూద్రధర్మమువారు గావచ్చుననుట సమ్మతించినను, జాతివర్ణములు మాఱుననుట శాస్త్రీయము గాకుండుటయేగాక లోకవిరుద్ధమునై యున్నది. బ్రాహ్మణునికి, విపత్కాలమందు కర్షకాది వృత్తులుగూడ శాస్త్రీయములు. వర్ణము మాఱునని లేదు. వృత్తినిబట్టి వర్ణముగూడ మాఱుననుట వీరి సిద్ధాంతమైనచో సేవావృత్తినుండు నేటి బ్రాహ్మణులందరు శూద్రులే. శూద్ర ధర్మావలంబన దోషదూషితులుగావచ్చుగాని బ్రాహ్మణులు గాకపోరు.

విరోధుల యిండ్లకు వెళ్ళిన బిడ్డలను, తల్లిదండ్రులు దండించుట వాని హితముకొఱకుగానైన యనురాగముచేఁగాని ద్వేషముచేఁగాదు. విరోధులు విషాదులిత్తురను భయమున దండించి పోకుండఁజేయుట విధి. ఆయా సంఘ సంరక్షణమునకైన యనురాగమే వీరిని బ్రత్యేకించుటకుఁ గారణము. వారిపై ద్వేషమైనచోఁ బాశ్చాత్యులఁగిడిన దేశములలో నాస్థానికులైన వారివలెనే వీరును నేఁడు నామరూపములు లేనివారై యుందురు.

కామవశులైనవారి ధర్మేతరసంతానమునకును, కానీనులకును నేఁడు పాశ్చాత్యదేశములందు గూఢప్రసూతిశాలలు గలవు. వారికి వర్ణవిభేదము లేదు గావునఁ బ్రత్యేకసంఘమువారుగా లేరు. వర్ణవిభేదము మన యార్షమతాభరణముగుటచేఁ గామవశులై యకృత్యములకుఁ గడఁగిన తమవారిని సంతానముతోఁగూడఁ బ్రత్యేకపఱచి, జీవనోపాయములు గల్పించి వర్ధిల్లఁజేసిరి. ద్వేషించియుండినచో నాశనమే చేసియుందురు. దేవగురువైన బృహస్పతి, మహర్షియైన విశ్వామిత్రుఁడు, తారాదులు గావించిన దోషములనే వెల్లడించి యల్లరిపఱచిన బ్రాహ్మణులు, వారిండ్ల నాడూడిగమే జీవనమైనవారిలోఁ గూడు చెడిపెలైన తమపడుచు బిడ్డలను, వెలివేయుట మానహానిగాదు. వీరియందలి సౌజన్యకులీనతాభిమానములను వ్యక్తీకరించును. నేఁడును బ్రచ్ఛన్నులై

చండాలాయోగవక్షత్తలను గాంచుబ్రాహ్మణ క్షత్రియ వైశ్య స్త్రీలుండిన సుంకరనియుఁ బూర్జ్వాకర్తరీతి విజాతీయ ప్రభుత్వము, స్మృతి విద్వేషులైన కావ్యకంఠు లద్దురాకుండుచో నట్టి చెడిపెలను వెలివఱచుటయే మానరక్షణముగా నెంచువారు గాంధతేని యుందురనియు విశ్వసించువాఁడను. స్మార్త పౌరాణిక ద్వేషులైన యార్యసమాజమువారుగాఁ గాన్పించు వీరితోడి యార్షమతచర్చ, మహాత్మునితోడివంటిదే యగును. విభేదము, మహాత్మునికి సంస్కృతమురాదు, శ్రుతి స్మృతిపురాణములు చదువలేదు. వీరో, కావ్యకంఠాది బిరుదములవారు. వీరికి శ్రుతి స్మృతి పురాణాదికములు వాచోవిధేయములు. కాలస్వరూపులై యీశ్వరుఁడు సనాతనమతమును గాపాడుఁగాత !

ప్రబుద్ధాంధ్ర.

(పుల్లంరాజు.)

సుబ్రహ్మణ్యశాస్త్రి — సంపాదకుడు.

మహారాజరాజశ్రీ పుల్లంరాజు చక్రవర్తిగారి పరిపాలనావిశేషాల్ని మళ్ళీ వకమాటు చెప్పబోతున్నాం.

చక్రవర్తి వకమాటు గుర్రప్పందేలు చూడడానికి, మరికొన్ని పనులమీదా బొంబాయి వెళ్ళి పదిరోజు లున్నాడు. ఆపట్టుపట్టు అక్కడ నెల్లాళ్ళైనా అతను వుండవలసినవాడే. ఉండతగ్గవాడు కూడాను అయితే; సంఘాన్నంతా దిద్దడం పని పెట్టుకోవడంచేత అతను కాలాన్ని వ్యర్థంగా పోనివ్వడం లేదు.

అతను బొంబాయిలో వున్న పదిరోజులూ అక్కడ సభలు

ఫెళ్లున పేలిపోయాయి. అవి జనసంఘాలు కావు, అవి సభలు కావు, అవి ఉపన్యాసాలుకావు. ఏంచెప్పమూ? దేశభక్తి అంతా కురిసి పోయిం దక్కడ.

అన్ని సభలలోనూ అతనికి వచ్చినదీ, మనస్సుని కరిగించినదీ అస్పృశ్యతానివారణసభ. ఆసభలో జరిగిన ఉపన్యాసాల నన్నింటినీ అతను పూర్తిగా జ్ఞాగ్రత్తచేయించుకున్నాడు. ఆవిషయాన్నిగురించి బజారులో దొరికే పుస్తకాలుకూడా కొన్నాడు. "మన సామ్రాజ్యంలో యీసమస్యని యెప్పుడు విడగొడతామా"? అని వాయువేగమనో వేగాలతో వచ్చేశా డతను రాజధానికి.

అతను బొంబాయిలో వుండగానే ఈవిషయం దుప్పలపూడిలో వున్న ఆంతరంగికులకి తెలిసిపోయింది. చక్రవర్తి అస్పృశ్యతానివారణ సభలోశ్రద్ధగావుండడం బొంబాయిపత్రికలన్నీ పొగడి వ్రాసినవి. ఇది తెలిసి యిక్కడ వున్న దొరలూ, బంగాళీలూ, వాక్ప్రవాహాలు కురిపించడానికి సర్వసన్నాహాలూ పూర్తి చేసుకున్నారు.

వచ్చినదే తడవుగా ఆంతరంగిక సమావేశం జరిపేడు చక్రవర్తి. ఒకరి భావాలు ఒకరికి తెలిసేయి. బంగాళీలు ముందు కురిసేరు. దొరలు గురుపీఠం అలంకరించారు.

అప్పటికప్పుడే దుప్పలపూడి సామ్రాజ్యానికి చుట్టూ బ్రిటిష్‌ఇండి యాలో కాంగ్రెసువారు చాలాసభలు చేశారు. అనపర్తిలో రెండు సభ లయినాయి. ద్వారపూడిలో నాలుగూ. బిక్కవోలులో మూడూ. అటు రాజానగరంలో నాలుగున్నరా. నర యేమిటంటే ఆసభకి కాం గ్రెసువారు ఆసించినంతమంది సభ్యులూ, నిశ్చయించుకున్న అధ్య క్షుడూ, స్వరాజ్యపత్రికయొక్క విలేఖకుడూ రాలేదు. ఇలాగ అనేక సభలు జరిగేయి. అన్నీ మనచక్రవర్తికి ఉద్రేకం పుట్టించాయి. ఇక తాను పూరుకోవడం మంచిదికా దనుకున్నాడు.

XV

ఈసంగతు లన్నీ రహస్యంగా వుండిపోతాయి కనకనా? పొక్కేయి. పొంగేయి. అంతటా ఆదేమాట అయింది. ఇదే సందని రాజధానిలో వున్న అస్పృశ్యులు ఒక సభ చేశారు. "మేమూ మనుష్యులమే. మీవాళ్ళు కోస్తే యేలాంటి రక్తమాంసాలు వున్నాయో మావాళ్ళు కోసినా ఆలాంటివే వున్నాయి. మీరు కుక్కల్ని ముట్టుకుంటారు. పందుల్ని తింటారు. మేము ఆజంతువులకన్నా హీనులమూ? మాయిప్పటి దుస్థితి మీరు కలిగించిందేగాని దేవుడు ఏర్పరిచింది యేంతమాత్రమూ కాదూ. బ్రిటిషిండియాలో మాభవిష్యత్తు ప్రకాశమానంగావుంది. బ్రాహ్మణులుగూడా మమ్మల్ని ఉద్ధరించడానికి సిద్ధపడుతూ వున్నారు. స్వదేశీయచక్రవర్తి పరిపాలనలోవున్న మాకు అంతకంటేముందుగా మోక్షంరావలసివుంది. మే మేమీ అక్రమపుకోరికలు కోరడం లేదు. మాకంటే మీరెక్కువ యెలాగో చెప్పండి? మీరెలాంటి హిందువులో మేమూ అలాంటి హిందువులమే. మీకు రాముడూ కృష్ణుడూ యెలాంటి దేవుళ్ళో మాకూ అలాంటి దేవుళ్ళే. మాలోగూడా మంచి వుంది. మీపూర్వులు మాలోవున్న మంచిని గ్రహించారు. మాకులంలో పుట్టిన కొందర్ని పూజించారు. అయితే యిప్పుడు మీరు మాకంటే చెడివున్నారు కనక మామంచిని గ్రహించలేక పోతున్నారు. మాలోవున్న వొకొక్క భక్తుడు, వొకొక్కజ్ఞాని — మీలోచూపించండి అంతగొప్పవాళ్ళని. మీరిప్పుడేనా మంచిదారికి వస్తే మేము పూర్వపు అపకారాలు మరిచిపోతాము. ఇప్పుడు మేము కోరేవి యేమీ విశేషమైనవి కావు. కొంపలు ముంచేవి కావు. మనుష్యుడై పుట్టినంతమాత్రాన అందరికీ వచ్చే అధికారాలే మాకూ కావాలి. మేము మీమధ్య యెందుకు కాపరం వుండకూడదూ? మీనూతుల్లోనూ, మీచెరువుల్లోనూ యెందుకు నీళ్ళు తీసుకోరాదూ? మీరు మకాంచేసే సత్రాల్లో మేమెందుకు దిగకూడదూ? మీపిల్లలు చదువుకునే పాఠ

శాలల్లో మాపిల్లలు ఎందుకు చదువుకోరాదూ? మీరు వెళ్ళే గుళ్ళల్లోకి మేం యెందుకు రారాదూ?" అంటూ యిలాగ యింకా అనేక విశేషాంశాలు ఇద్దరు ముగ్గురు ఉపన్యసించారు. చివరకి ఈఅస్పృశ్యత తొలగించవలసిం దని చక్రవర్తికి మహజరు రాశారు.

"మేమదే ప్రయత్నంలోవున్నా" మని చక్రవర్తి దానికి జవాబు ఇచ్చాడు. ఈసంగతి విని నగరం అంతా గగ్గోలు అయిపోయింది. పెద్దలు కొందరు రామచంద్రయ్య కాళ్ళమీద పడ్డారు. "ముందు బ్రాహ్మణ్యం చెడుతుంది. నూంతరంలో యిలాంటి ఆపత్తు రాకుండా దాటించు మహానుభావా" అని ముసలిబ్రాహ్మణపండితులాశ్రయించారు. క్షత్రియులు "వర్ణాశ్రమాచారాలు ఈవిషయంలో నేనా నిలిచేటట్టు చూడం" డన్నారు. "మాలోళ్ళూ మాదిగోళ్ళూ, మనమూ ఏకమే? ఈవుద్ధారం యేమిటండీ? తప్పించే సూత్రం చూడండి" అని వైశ్యులు చెప్పారు. ఇక శూద్రుల సంగతి చెప్పడం యెందుకూ? కొందరు రామచంద్రయ్యతో చెప్పేరు. కొందరు "వ్యవహారం ముదిరితే మన పొలంపనులు మనమే చేసుకుందాం" అన్నారు.

రామచంద్రయ్య బాగా ఆలోచించాడు. శాస్త్రాలు తిరగేశాడు. ప్రస్తుతస్థితిని పరిశీలించాడు. "మనవాళ్ళు చెయ్యమంటే అది మంచిదేనా సరే చెయ్యకూడదంటారు. మతం బుగ్గయిపోతుం దంటారు. కాని ఆపనే చూస్తూ చూస్తూ 'కాలం మారిపోతోంది' అనుకుంటూ కిక్కురుమనకుండా చేస్తారు. శాస్త్రాలు పనికిరావు యుక్తులు పనికిరావు. కేవలమూ గతానుగతికత్వం. సంస్కర్తలపనికూడా అలాగేవుంది. సంఘం ఎలావుంటే మంచిదో తోచదు. కేవలమూ ఇతరసంఘాల్ని అనుకరించడం పకటురాచబాట. ఎలా దిద్దాలో తెలవదు. ఎక్కడతోస్తే అక్కడ ఎలాతోస్తే అలా దిద్దెయ్యడమే. సంఘసంస్కారం గుంటపువ్వులు పుయ్యడానికి కారణం యిదీ. ఈవ్యవహారముకూడా తల్లకిందులు

గానే ప్రారంభం అవుతుంది. అయినా సమయంవచ్చేదాకా చూద్దాం" అనుకుని వూరుకున్నాడు.

వకనాడు రాజధానిలో పెద్దసభ జరిగింది. వక దొరగారు అధ్యక్షత వహించారు. ఆసభకి చక్రవర్తికూడా వచ్చాడు. వక బంగాళీ బాబు గడ్డం సవరించుకుంటూ ఉపన్యాసం చేశాడు. అతను అస్పృశ్యుల పక్షం వహించి మాట్లాడగా ఇంకొక బ్రాహ్మడు బ్రాహ్మలకి బుద్ధి చెప్పాడు. "మనం గొప్పవాళ్ళమే. మన జ్ఞానం అనంతమే. మన నిర్మాణంకూడాచక్కనిదే. అయితే కాలక్రమేణా అది శిథిలమైపోయింది. ఇప్పుడు మనలో బ్రాహ్మణ్యం చాలదు. సంఘాన్నంతా మునుపటిలాగ నడిపితే బాగుండవచ్చు కాని సాధ్యం కాదు. అనేకవిలక్షణసంఘాలతో మన కిప్పుడు సంపర్కం గలిగింది. రుచులు మారాయి. దృష్టి మారింది. బ్రాహ్మణకృత్యాలు బ్రాహ్మలకే నచ్చడం లేదు. అస్పృశ్యుల స్థితి అయోమయంగా వుంది. మన ఔదాసీన్యం వల్ల వాళ్ళు మతాంతరులైపోతున్నారు. మన సంఘం వకమూల కుళ్ళిపోతూ వుండగా వకమూల తగ్గిపోతూ వుంది. ఇది చాలా అపాయకరమైన సంగతి. మనమై పూనుకుని పని చెయ్యడం మంచిదీ. లేకపోతే అస్పృశ్యులెదురుకుంటే యేం చెయ్యగలమూ?" అని ఆబ్రాహ్మడు చాలించాడు. తరవాత దొరగారు లేచి హిందూసంఘాన్ని ముక్కముక్కలకింద విరగ్గొట్టివేశాడు.

సహజంగా చక్రవర్తి మనస్సు అటువేపుకి మొగ్గి వుంది. దీనితో చురుకు పుట్టింది. రాత్రి నిద్రపట్టలేదు. మన్నాడు పొద్దున్న కాఫీ పుచ్చుకోవడం తరవాయిగా "పిలూ రామచంద్రయ్యని" అన్నాడు.

"మనసంఘమే మంచి"దనుకునే ముసలాడూ, "మన సంఘముకంటే చెడ్డదిలేదు" అనుకునే పడుచువాడూ కూచున్నారు.

"విన్నావా?"

"ఏమి సెలవూ?"

XVIII

"తరువాత నాతో చెప్పలేదంటే పనికిరాదు. పూరూరికీ తాఖీదులు నిన్ననే వెళ్ళిపోవలసినది. అయినా పెద్దవాడవు నీతో చెప్పకుండా యెందుకని వూరుకున్నాను. అస్పృశ్యత—మానవుణ్ణి హీన జంతువుకంటే అధమంగా చూడ్డం మంచిదంటావా?"

"పూర్వు లలా యెందు కేర్పరిచారో—?"

"అదంతా యిప్పుడు లాభంలేదు—"

"కాలానుగుణంగా మార్పులు జరగడం మంచిదే. అయితే తాఖీదీలు యేమని రాయిస్తారూ?"

"మాలమాదిగల కోరికలు విన్నావా?"

"గుళ్ళల్లోకీ, పాఠశాలల్లోకీ, సత్రాల్లోకీ, వెళ్ళనివ్వడమూ, మనమధ్య కాపరం చెయ్యనివ్వడమూ, మనం నీళ్ళుతెచ్చుకొనే బహిరంగజలాశయాల్ని వుపయోగించుకోనివ్వడమూ,— ఇంకా యేమేనా వుంటే యిలాంటివి—"

"అవునవును. ఏమంటావు?"

"తప్పౌతుందా మరి?"

"తాఖీదులు వెళ్ళిపోవచ్చుగదా? క్షణం యుగంలా వుంది నాకు"

"బంగాళీలూ, దొరలూ—"

"వాళ్ళేమంటే నీకెందుకూ? వాళ్ళకీ నీకూ యెప్పుడూ చుక్కెదురే"

"తమ రలా సెలవిస్తే మాట్లాళ్ళేను. నాబుద్ధి యెప్పుడూ చీకటి వేపుకే పరిగెడుతుం దనే సంగతి తమకు విశదమే"

"ఆదండకం అంతా యిప్పుడెందుకూ? ఇది భోగంవాళ్ళ సంగతి లాంటిది కాదు"

"చిత్తం. తమ సెలవుకి అడ్డేమిటీ? ఈవిషయంలో సంస్కారం అవసరమే. అయితే ప్రారంభం యెక్కడనుంచీ అంటే అక్కడే నాయభి

ప్రియం ఛేదిస్తుంది బ్రిటిషిండియాలో జరిగే సంగతులు అగ్రజాతుల వారిని సంకరపరచడమే ఫలంగా వుంటున్నాయి. తమ యేల్బడిలో యేపని జరిగినా నిర్దుష్టంగా వుండా లని మావంటివాళ్ళ కోరిక. మీరు తాఖీదులు యెలా జారీచేయించినా నాకు సంతోషమే. అయినా నన్ను సలహా అడిగేరు కనక వక్కమాటు తమరు ప్రచ్ఛన్న వేషం ధరించి నాతో కూడా రావాలి. బంగాళీలని, దొర్లనీకూడా వెంట పెట్టుకు రావాలి. ఎవరూ స్వతంత్రించియేమీ మాట్లాడకూడదు. నేనెలా చెబితే అలా చెయ్యాలి"

"ఏం చెయ్యమంటావు?"

"బయలుదేరండి మనవి చేసుకుంటాను"

చక్రవర్తికి ముసలాడు యేదో ముంచుతాడని భయం వుంది; గాని తాను సాహసిస్తే యేంచెయ్యగల డని ధైర్యం. అందరూ అనుకున్నట్లు బయలుదేరారు.

రామచంద్రియ్యశిష్యులు "చక్రవర్తిగారి అనుజ్ఞప్రకారం రాజోద్యోగులు మాలమాదిగల అస్పృశ్యతను తొలగించడానికి బయలు దేరా" రని టమటమా వేయించారు. అది వినీ, ఆజట్టులో రామచంద్రయ్యకూడా వుండడంచూసీ పౌరు లందరూ తెల్లపోయారు. అక్కడ అస్పృశ్యులు పూలదండలతోటీ, కర్పూరహారాలతోటీ గౌరవించడానికి సిద్ధంగా వున్నారు.

యుక్తసమయంలో అంతా కలుసుకున్నారు. ఈవిచిత్రం చూడడానికీ, అవసరమైతే కాళ్ళమీదపడి బతిమాలడానికీ వొటబడ్డ పౌరులు అసంఖ్యాకులై వున్నారు. చక్రవర్తీ, దొరలూ, బంగాళీలూ భవిష్యత్తు తెలియక బిటబిట లాడిపోతూవుండగా రామచంద్రయ్య ముందుకు వచ్చాడు.

XX

"దుప్పలపూడిసామ్రాజ్యంలో అస్పృశ్యత అనేది యెక్కడా వుండగూడదని మనచక్రవర్తిగారు నిశ్చయించుకున్నారు. అంటే బ్రాహ్మడూ, క్షత్రియుడూ, కోమటీ, శూద్రుడూ, మంగలి, చాకలి, మాలా, మాదిగా—అంతా ఒకళ్ళని వకళ్ళు అవసరమైతే తాకవచ్చును. భోజనాలికీ, సంబంధాలికీ యిప్పుడేమీ ప్రసక్తి లేదు. అంటరానివాళ్ళు వుండకూడదని దీని కర్థం. అంటే ఇదివరకు అంటరానివాళ్ళు అని పిలిపించుకునీవాళ్ళు ఈసామ్రాజ్యంలోనుంచి లేచిపోవాలని కాదు. ఒకడు తానెవడయినా యింకొకణ్ణి "దూరంగా వుండు" అనడానికి అధికారం లేదు. మనుజులంతా సమానమైనవాళ్ళు. ఈకారణాలచేత ఇప్పుడు చక్రవర్తిగారు మాద్వారా పంపిన సందేశం యేమిటంటే? ఈక్షణం మొదలుకొని యీసామ్రాజ్యంలో వుండేమాలలూ, మాదిగలూ, ఇంకా యిలాంటివాళ్ళూ, బహిరంగంగా వుండే—అంటే అందరికీ వుపయోగంలో వున్న సత్రాలూ, సావిళ్ళూ, గుళ్ళూ, గోపురాలూ, పాఠశాలలూ, నూతులూ, చెరువులూ—నిరభ్యంతరంగా వాడుకోవచ్చును. ఇష్టం వున్నవాళ్ళూ, పాగినవాళ్ళూ పట్టంలోకీ, పల్లెల్లోకీవచ్చి అందరిమధ్యా కాపరం చెయ్యవచ్చును" అని చెప్పాడు.

చక్రవర్తి "ఇందులో విశేషం యేమివుంది" అనుకున్నాడు. "ఈసందేశాన్ని తాను స్వయంగా వినిపించి గౌరవం పొందాలని యెత్తు వేశా" డనుకున్నాడు బంగాళీలు; తర్జుమా చేసి చెప్పగా "మూర్ఖుడు తాను చెప్పి రాజాజ్ఞకి విలవతగ్గించాడు" అనుకున్నారు దొరలు; మాలలూ, మాదిగలూ మహానందపడ్డారు. ప్రజలు తెల్లపోయి మొగమొగాలు చూచుకున్నారు. ఇలా వుండగా "అయితే యింకో చిన్న సంగతి వుంది" అని ఆరంభించాడు రామచంద్రయ్య. అస్పృశ్యులలో పొంగిపోతూవున్న ఆనందలహరికి అడ్డకట్ట పడినట్లయిపోయింది. అంతా నిశ్చేష్టులైనారు.

XXI

"చక్రవర్తిగారి ఆజ్ఞని మనం బాగా అర్థంచేసుకోవాలి. దాన్ని దురుపయోగం చెయ్యకూడదు. ఈవరం అనుభవించుతూ ఇంకా గొప్పవరాలు కోరడానికి మీరు— అంటే అస్పృశ్యులు అర్హత సంపాదించుకోవాలి. బహిరంగావున్న సంస్థలన్నప్పుడు వేటికీగూడా మినహాయింపులు లేవు. ఈసామ్రాజ్యంలో అనేకజాతులు వున్నాయి. వారికి చక్రవర్తిగారు ప్రత్యేకపాఠశాలలువగైరాలు యేర్పరిచారు. అవన్నీ యిందులోనే చేరతాయి. మన చక్రవర్తిగారి యీహుకుము అమలుజరపడానికిముందు యింకోపని చెయ్యవలసివుంది. అదేమిటంటే? మాలలూ మాదిగలూ మాకందరికీ సమానంగా అస్పృశ్యులైవున్నారు. అయినా మీలోమీకు భేదాలువున్నాయి. ముందు మాదిగలు మాలల నూతులూ వగైరాలు వుపయోగించుకోవాలి. మాలలువాట్లని యథాపూర్వంగానే వాడుకోవాలి. ఇలా వక్క వారంరోజులు గడిచాక మాలమాదిగలువచ్చి అంతటావున్న నూతులు వగైరాలు వాడుకోవచ్చును" అని చెప్పి అతనువూరుకున్నాడు. కనిపెట్టినవాళ్ళకి అతని మొగంలో ఒక విధమైన గాంభీర్యం కనపడింది.

ఇది విని "ఇవన్నీ చిన్నవిషయాలు" అన్నారు బంగాళీలు. దొరలు పెదివి విరిచారు. చక్రవర్తి దనకేసి చూడగా రామచంద్రయ్య "మాదిగలు చూస్తా రేమీ చేదలు తెచ్చుకోండి" అన్నాడు.

ఒక్క క్షణం అంతటానిశ్శబ్దంగావుంది. ఉత్తరక్షణంలో గుసగుసలూ, మొగమొగాలు చూచుకోవడం ఆరంభం అయినాయి. "తొరగా రావాలి" అని రామచంద్రయ్య మళ్ళీ కేకవేశాడు.

"మంచి యుక్తి పన్నేడు" అని పౌరు లానందిస్తూ వుండగా మాదిగ వకడు చేద పట్టుకువచ్చాడు. "వుండవోయి నాగమ్మా" అంటూ ఒక మాలముసలాడు ముందుకు వచ్చాడు.

XXII

"యెన్నియుగా లయినాయో మాకులాలు పుట్టి యెవరూ చెప్పలేరు; గాని అప్పటినుంచీ మాకూ మాదిగలకీ సంబంధం లేదు. అనేక విధాల మాకులం గొప్పదీ. నేటికి యేలినవారు మాకులాన్ని చెరపడం మంచిదికాదు. కాదూకూడదంటే మేము ఈరాజ్యంలోనుంచి లేచేనా పోతాముగాని మాదిగను మానూతులు ముట్టుకుంటే వప్పుకోలేము, కనుకతమరు చక్రవర్తిగారితో మనవిచేసి ఈహుకుం రద్దు చేయించాలి" అని ఆవృద్ధుడు కోరాడు.

రామచంద్రయ్య చక్రవర్తిదెసకు చూశాడు. చక్రవర్తి దొర్లనీ, బంగాళీలనీ చూశాడు. వారు మొగాలు వంచుకోగా రామచంద్రయ్య మళ్లీ ఆరంభించాడు.

"ఈరాజవంశం పుట్టి యెన్ని వేలసంవత్సరాలయిందో అప్పటినుంచి యింతవరకు ఈవంశములో పుట్టినవారి ఆజ్ఞ ఉపసంహరించుకోబడలేదు. మన ప్రస్తుతప్రభువు చాలా భూతదయకలవాడు. మాదిగలు వచ్చి నీళ్ళుతోడుకోపోతే మీరిప్పు డెలాఅడ్డు పెట్టారో మీరు తోడుకోపోతే తక్కిన అగ్రజాతులుకూడా అలాగే అడ్డుపెట్టవచ్చును. అంచేత శ్రీచక్రవర్తిగారు అడ్డువచ్చినవారిని సైనికులచేత ఈడ్పించివేసి ఈహుకుంఅమలు జరిపించవలసిందని సెలవిచ్చారు. మీరు పెద్దమనిషి తరహా నిలవబెట్టుకొని చెప్పినమాట వినడం మంచిదీ. లేకపోతే సిపాయీలని రప్పించవలసి వుంటుంది."

రామచంద్రయ్య యిలా చెప్పి "మాదిగలుచూస్తారేం?" అన్నాడు. "లేవండోయి" అని మాదిగలు ముందుకురాగా మాలలు దుడ్డుకర్రలు తెచ్చారు.

రామచంద్రయ్య "ఏంసెలవు? అని అడగ్గా చక్రవర్తి "నాకేమీ అర్థం కావడం లేదు" అన్నాడు.

XXIII

"ఇందులో తెలవందే వుంది? యుద్ధం జరుగుతుంది ఏం సెలవో?"

"ఎంచేతా?"

"మాదిగలు తమ నూతులు ముట్టుకుంటే వప్పుకోమంటున్నారు మాలలు. తమ నూతులు వగైరాలు చెడకుండా ఆలాగే వుండాలి. అగ్రజాతుల నూతులువగైరాలు వాడుకోడానికి మాత్రం తమకి అడ్డు వుండకూడదు."

"నువ్వేం చెబుతావు?"

"నేను మనవిచేసుకోడానికి యేంవుంది? తమరు భూతదయా రులని యెదట చెప్పడం స్తుతిగా వుంటుంది. తమ ఆజ్ఞకి అడ్డువుండ గూడదు"

"మాల లేమంటారూ?"

"మాట లేదు. యుద్ధానికి సిద్ధం."

"సిపాయీలని రప్పిస్తే;"

"మాలలకీ మాదిగలకీ జరిగే యుద్ధం మన సిపాయీలకీ మాలలకీ జరుగుతుంది."

"తప్పు దంటావా?"

"ఆలాగే తోస్తూవుంది. అయినా తమరు మారువేషం తీసేసి స్వయంగా సెలవిచ్చి చూస్తే మంచి దనుకుంటాను."

ఇది విని వెంటనే చక్రవర్తి నిజరూపం ధరించి ముందుకు వచ్చాడు. వెంటనే మాలలు దుడ్డుకర్రలు క్రింద పారేశి సాష్టాంగ పడ్డారు.

"మహాప్రభో; ఎన్నితరాలనుంచో యేలినోరిపాదాలు నమ్ము కుని వున్నాం. మాకులం చెరపకండి సామీ. మాకు పరాభవం చెయ్యకండీ మహారాజా" అని ఒకడు వినయంగా చెప్పేడు.

XXIV

" తమ సెలవుకి అడ్డులేదు; గాని వృద్ధాప్యపు సంగతులు సెలవిస్తే ఆగలేము. మాదిగలు మాకంటే అనేకవిధాల తక్కువ. మా పరువు తీసెయ్యకండి దేవరా " అని యింకొకడన్నాడు.

" మాలలూ, మాదిగలూ వొక్క నూతి నీళ్ళు తాగడం, ఇదెప్పుడేనా వుందా దొరగారూ? మా ప్రాణాలు మీ కాలికింద వున్నాయి. నలిపేసినా మాకు సంతోషమే. యెటొచ్చి యెటుపోయినా కలపటానికి అవసరం రానివ్వకండి చక్రవర్తిగారూ " అని మరొకడన్నాడు.

" మాదిగవాళ్ళు పోయి కాళ్ళమీద పడగా రామచంద్రయ్యగారు చేసినట్లు వుంది దొరగారూ యిదంతా. ఏలినవారు మమ్మల్ని పాలించాలండి. మాదిగలికీ మాకు బుర్ర లెగిరిపోయినా సిద్ధమే కానండి వాళ్ళని మానూతులకాడికి రానివ్వమండి " అని ఖచితంగా చెప్పాడు మరొకడు.

చక్రవర్తి దొరలకేసి చూడగా, వాళ్ళు ఏదో గొణిగారు. బంగాళీలకేసి చూడగా " ఇది స్వల్పవిషయం " అన్నారు. రామచంద్రయ్యకేసిచూడగా " యిలావుంది " అన్నాడు.

చక్రవర్తికి కోపం వచ్చింది. "ఈఅస్పృశ్యతానివారణప్రయత్నం యింతటితో కట్టిపెడుతున్నాడు. మాలలు నాయెదుట మాదిగలని బతిమాలి తీసుకువెళ్ళి తమనూతుల్లోయెప్పుడు నీళ్లుతోడిస్తారో అప్పుడు దీన్నిగురించి మళ్లీ ఆలోచిస్తాను" అని వెనక్కి మళ్ళేడు.

అందరూ వెళ్ళిపోయారు. రామచంద్రయ్య మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. ప్రజలు ఈగండం తప్పినందుకు సంతోషించారు.

ఇది దుప్పలపూడి సామ్రాజ్యంలో యెప్పుడో జరిగిన సంగతి. దానిప్రకృతస్థితిని తెలుసుకుని యింకో మాటు మనవిచేసుకుంటాం.

—♦ హరలబ్ధవరులైన యమరు లసురులఁ బాఱఁదోలుట ♦—

కం॥ "అడిదములం దులఁదూఁగెడి బడితెలచేఁ జావమోదఁబడినదయియు నా
బిడ జీవించుటచూడఁగఁ గడువెఱఁగుజనించెఁ, జెప్పుము కారణ మనఘా !"
వ॥ అనియడుగుటయు సూతుండు, ౪౫౭

తే॥ "మాఘకృష్ణచతుర్దశి మహితుఁడైనయట్టి గంధర్వుతోడ నా యవనిదేవ
తనయ పుణ్యదమైనట్టి తదమరేశ్వరంబునఁ బ్రవేశమొనరించె డంబుమీఱ,
ఆ॥ అది యకాలమృతిని హరియించుటయెకాక కాలమృతినిగూడఁ గలుగనీయ,
దదికతంబుగాఁగ నమ్మునికన్యక బిట్టుకొట్టఁబడియుఁ గిట్టదయ్యె" ౪౫౯
వ॥ అనుటయు మునులు వెండియునిట్లనిరి, ౪౬౦

కం॥ "అమరత్వము కృపసేసెడి యమరేశ్వరుఁ డెవరిచేత నాస్థలమునఁ బూ
ర్వమునఁ బ్రతిష్ఠితుఁ ? డెట్టిమహిమగలఁ ? డంతయును జెప్పవే దయతోడన్"
వ॥ అని యిట్లడిగిన సూతుండు ౪౬౧

కం॥ "దక్షప్రజాపతికి సుత లక్షీణద్యుతిసమేత లదితియు దితి, యా
ఋక్షేశముఖులఁ గశ్యపుఁ డీక్షించి వివాహమాడి యెంతయుఁ బ్రీతిన్ ౪౬౩
వ॥ కాఁపురంబుసేయుచుండుటయు నదితికి దేవతలును దితికి రాక్షసులును
బ్రభవించి రాక్షసులచే దేవతలుకొందఱు ధ్వంసముచేయఁబడిరి, కొందఱు పరాజితు
లైరి, కొందఱు దెబ్బలుతిని భయంబునఁ బాఱిపోయి,రంత దేవమాత యచ్చోటికేతెంచి
నక్తందివంబులు తపంబుండుడు యుగచతుష్టయంబున నుర్విం బగుల్చుకొని శివలిం
గంబు వెలువడియెఁ, బదపడి యాయమ ప్రస్తుతించి ప్రణిపాతంబొనరించుటయు ౪౬౪

కం॥ "భవదభిమత మెయ్యదియో పువుఁబోఁడిరో ! వేఁడు, మిచ్చెదనో వేగన్,
ధవళాంశుశేఖరుఁడ, నీస్తవనములకు మెచ్చి సుప్రసన్నుఁడనైతిన్" ౪౬౫
వ॥ అని గగనాంగణంబున నశరీరవాణి వెడలుటయు నదితి ౪౬౬

ఆ॥ "మామకీనసుతుల నదమున దితిసుతుల్ యుద్ధమునఁ బొకార్చుచున్నవారు;
వారు వారిచే నవధ్యులై మఱి నిరాయాసులై వసింప నగు మహేశ! " ౪౬౭
వ॥ అని ప్రార్థించుటయు భగవానుండు ౪౬౮

ఆ॥ "అస్మదీయమైన యట్టి యీలింగంబు సంస్పృశించి యెవరు సంగరమున
కరుగఁగలరొ వార లబ్దంబువఱకు నవధ్యులగుచునుండ్రు వాస్తవముగ, ౪౬౯
వ॥ అని గగనముఖంబునం బ్రకటించి విరమించుటయు నదితి హతశేషులగు
సుతులం దోడ్కొనివచ్చి యాలింగంబును గనంబఱచి తన్మాహాత్మ్యంబంతయు వక్కా
ణింప వారలెల్లరు నమస్కరించి శక్రపదం బాక్రమించుకొని స్వర్గభోగంబు లనుభవిం

చుచు నందనవనంబున విహరించు దానవులపైఁ గవిసి, రంత వార లదిగనుంగొని ధృతశస్త్రాస్త్రవర్మలై యెదురునడచుడు నుభయబలంబులకును ఘోరయుద్ధంబుజరగ, నంత నమరు లసురుల ఛిన్నభిన్నంబుగావించిన హతశేషు లచ్చోటువాసి పలాయితులై పాథోధినాశ్రయించిరి, పదపడి పాకశాసనుండు స్వరాజ్య మఖిలంబును స్వాధీనపఱచుకొనియె, దానవులు తత్క్షేత్రమహత్త్వమంతయు శుక్రముఖంబునవిని మాఘకృష్ణచతుర్దశీదినంబునం దామును దల్లింగంబు నర్చింపఁ బ్రయత్నించుటయు నింద్రుఁడయ్యది నారదువలన నెఱింగి తల్లింగసంరక్షణంబునకుఁగా ముప్పదిమూఁడుకోట్ల దేవతలంగూడి తత్క్షేత్రంబుఁ బరివేష్టించె, రాక్షసు లయ్యది వీక్షించి భయంబునం బాఱిపోయి, రంతఁ బ్రభాతంబున మరల సురలెల్లరుం గూడుకొని ౪౭౦

తే॥ "ఈమహాక్షేత్రమునువీడి యిపుడు మనము స్వర్గమునకేగువో రాక్షసప్రవరులు
లీలఁజనుదెంచి భక్తి నీలింగమునకుఁ బూజచేసి యమర్త్యతం బొందఁగలరు,
ఆ॥ కానఁ గోటికొకరుగా మనలోపలి వీరు లిచట నుండితీరవలయుఁ,
దక్కఁగలిగినట్టి దైవతములు నింద్రుఁ డేగి స్వర్గలోక మేలవలయు" ౪౭౨

వ॥ అని యాలోచించి యష్టవసువులును ద్వాదశాదిత్యులును నేకాదశరుద్రులును నశ్వినులును లింగసంరక్షణార్థ మందువసించి తక్కంగలవార లింద్రసహితంబుగాఁ ద్రిదివంబునకరిగిరి, యిట్లు దితిచేఁ బ్రతిష్ఠింపఁబడి దేహులకు మృత్యువుతేకుండఁజేయు కతఁబున నాలింగంబును దత్క్షేత్రంబును నమరేశ్వరంబునాఁ బ్రఖ్యాతంబులయ్యె, జాబాలిచేఁ గొట్టఁబడియు నాకన్యక సమయమికిఁగల కారణంబిది" యని వక్కాణించుటయు నమ్మహర్షులు ౪౭౩

వసురుద్రాదిత్యులపేళ్ళు

కం॥ "వసురుద్రాదిత్యులయును నసమవయోరూపులైన యశ్వినులయుఁ బే
ళ్ళసదృశవాగ్వైభవయుత! విసువక వేర్వేఱఁ జెప్పవే దయతోడన్" ౪౭౪

వ॥ అని యడుగుటయు సూతుండిట్లనియె, ౪౭౫

తే॥ "త్ర్యంబకాహ్వయుఁడును మృగవ్యాధుఁడును వృషధ్వజుండు నజైకపాత్సంజ్ఞుఁడీశ్వ
రుఁడుఁ గపాలియు మఱి యహిర్బుధ్న్యుఁడుం బినాకి శర్వుండుదహనవృషాకపులని

వ॥ ఏకాదశరుద్రులయు ధరుండు ధ్రువుండు సోముండు మఖుండు ననిలుండు ననలుండుఁ బ్రత్యూషుండుఁ బ్రభాసుండు నని యష్టవసువులయు సూర్యుండు భానుండుఁ దాపనుండు నర్యముండు ధాత భగుండు గభస్తి ధర్మరాజు స్వర్ణరేతుండు దివాకరుండు మిత్రుండు వాసుదేవుండు నని ద్వాదశాదిత్యులయు నాసత్యుండు దస్రుండు నని యశ్వినీదేవతలయు నామంబు, లీముప్పదిముగ్గురు సురనాయకులును దానవవధా

ర్థమై నిత్యంబు నీక్షేత్రంబునం దుందురు, పరమపదంబునభిలషించువిచక్షణు లష్టమీ చతుర్దశీతిథుల రుద్రులం బూజించునది, స్వర్గంబువాంఛించువారు దశమియందును విశేషించి యష్టమియందును వసువులనారాధించునది, సత్వంబుగోరువారు సప్తమియందును షష్ఠియందును దివాకరులసేవించునది, ద్వాదశినాఁడు దేవవైద్యులైన యశ్వినుల నర్చించునది, దాన నీరోగులగుదు"రని యిట్లు వక్కాణించి మఱియునూతుండు

—♦ శుకవ్యాససంవాదము ♦—

తే॥ "అట్లు వటికేశ్వరుండను నాఖ్యగలిగి యింకనొకదేవుఁ డచ్చోట నెసఁగుచుండు,
హరుఁడు పుత్రప్రదుండు నాపాపహరుఁడు ధీరవరులార! శౌనకాదిమునులార!

వ॥ శుకుం డరణ్యంబునకుఁజనుటయు హాటకేశ్వరంబునఁ దొల్లి వటిక తపంబుండి వ్యాసునివలనఁ గపింజలుఁడను పుత్రుంగనియుండె" ననిన విని మునులిట్లనిరి,

తే॥ "ఎవ్వరీవటికాహ్వయ? యెందుకొఱకుఁదపముజలిపెను? శుకుఁ డేల తల్లిదండ్రి
విడిచి యడవికిఁజనియె? నావెనుక వ్యాసు నెనసి వటిక కపింజలు నెట్లుకనియె?"

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు వెండియుసూతుండు ౪౯౧

సీ॥ స్వాంతంబులోన నీషన్మాత్రమేనియు నభిలాషములులేని యతివిరాగి
తన్నొరు లూపించుచున్నప్పుడైనను నలుకవహింపని యధికశాంతుఁ
డవియిదియనకుండ నఖిలవిద్యలఁగూడఁ గొనవెళ్ళఁజదివిన కోవిదుండు
ఎదఁదలంచినమాత్రి నెటువంటిపని నేని లీలఁ గావింపఁజాలినమహాత్ముఁ
డట్టి మహనీయతముఁడైన వ్యాసునకును మదిని గార్హస్థ్యము నెపూని మంచిదైన
గతినిసాధింపఁ గోరికగలిగె, వంశ మంతరింప నుపేక్షించు టర్హమగునె, ౪౯౨

వ॥ జాబాలికడకేగి యతనిసుతను వటికయనుదానిఁ బింజలాపదనామధేయ నిమ్మని ప్రార్థించి యొసంగినఁ బరిణయంబై తత్సమేతంబుగానుండ నావిడ గర్భంబు ధరియించెఁ, బండ్రెండువత్సరంబులు గతించినను శిశు వుదయింపక గర్భస్థుఁడయియె విన్నవాని నెల్ల హృద్గతంబుచేసి, ౪౯౩

సీ॥ అభ్యసించెను జతురామ్నాయముల శ్రద్ధ సస్వరంబుగ నంగసహితముగను,
మనుయాజ్ఞవల్క్యాది మహనీయకృతములౌ ధర్మశాస్త్రములను దగఁ బఠించె,
స్కాందాదికాష్టాదశమహాపురాణంబు లుపపురాణంబులు నొగి గ్రహించె,
సుజ్ఞానబోధకసూత్రోపనిషదాదిమోక్షశాస్త్రములును గుఱుతునిలిపె,
నవ్యమైనట్టి యుచ్ఛస్వనమున సలిపె రమణ స్వాధ్యాయపారాయణమును సతముఁ
గడుపులోనన యంతయు నడపెఁగాని యివలకరుదేర నెంచఁ డొకింతయేని,

వ॥ జఠరమాశ్రయించి యతఁ డట్లు వృద్ధిఁజెందిన కొలందిఁ దల్లి యత్యంత బాధితయై యుమ్మలికంబుగుడుచుటయు వ్యాసుండు విచారపడి ౪౯౪

ఆ॥ "ఎవఁడవీవు? నాదునింతిగర్భంబునం జొచ్చి బాధపెట్టుచుం గరంబు
నివలకరుగుదేర వెన్నాళ్ళకుం, బిశాచంబువో లెనుంటి సత్యముగను" ౪౭౬
వ॥ అనినవిని గర్భంబిట్లనియె, ౪౭౭
సీ॥ నీచాతినీచపిశాచంబు నేనాదు, జనులఁబీడించు రాక్షసుఁడనాదు,
సేవనీయంబైన దైవతంబును నాదు, నవనిప్రాపైన మానవుఁడనాదు,
దండికాయముగల దంతావళమునాదు, రయమునఁబాఱు గుఱ్ఱంబునాదుఁ,
గుజనభక్ష్యంబైన కోడిపుంజును నాదు, మిక్కిలిపసువైన మేఁకనాదు,
వృథ నెనుబదినాల్గువేలయోనులలోనఁ బుట్టి బిట్టుతిరుగునట్టిచెట్టు
నే నెవండననుచు నీతోడఁ జెప్పికొందును మునీంద్ర! జ్ఞానధూతతంద్ర! ౪౭౮
ఉ॥ ఇయ్యెడలన్ నరుండనయి యీనరగర్భము నాశ్రయించి యి
ట్లొయ్యన నేను వృద్ధియగుచుంటిని, నావల కేగుదేరఁగా
నియ్యకొనన్ హృదబ్జమున, నెంతయు సంసృతివార్ధి ముక్కలన్
గుయ్యిడు లేకదా యవలకుం జనుదెంచి యొనర్చెదమున్, ౪౭౯
శా॥ అత్రత్యుండనయై నిరంతరము యోగాభ్యాసముం జేయుచున్
శత్రుప్రాయపుసంసృతిం బడక మోక్షం బేను సాధింతు, ని
ద్ధాత్రిన్ గర్భములోన నుండువఱకే తజ్జ్ఞానవైరాగ్యప్రా
గ్రాత్రజ్ఞప్తులు సర్వజంతువులకుం గల్గున్ నిజం బారయన్, ౪౮౦
ధృవకోకిల॥ ఎపుడు గర్భమునుండి యీవల కేగుదెంచునో జీవుఁ డ
ల్లపుడె వానిని విష్ణుమాయ సమావహించెడు, నంతటన్
విపులమై మునుపున్నయట్టి వివేకమంతయు విచ్చిపో
సుపథదూరగుఁడౌచు సంసృతిఁ జొచ్చి వందురు నిచ్చలున్,
ఆ॥ కాన నెంత మాత్ర మేనుగర్భమునుండి నిష్క్రమింపఁదలఁప నిశ్చయముగ,
నిటనెయుండి మోక్ష మే గడియించెద క్ష్మాసురాగ్రగణ్య! జనశరణ్య!" ౪౮౨
వ॥ అనియిట్లు పలుకుటయు సాత్యవతేయుండు ౪౮౩
మత్తకోకిల॥ "ఆవహింపదు విష్ణుమాయ త్వదంగ మింతయుఁ బుత్ర! నిం
దావహంబగు గర్భనారక మంద కీవల కేగుదె,
మ్మావలన్ ఘనయోగమూని భవాబ్ధి దాటుదు, వౌదు నేఁ
డావ కాననదర్శనంబునఁ దత్పితృణవిముక్తుఁడన్" ౪౮౪
వ॥ అనవుడు మరల గర్భంబిట్లనియె, ౪౮౫
ఆ॥ "విష్ణుమాయ నన్ను వేస్పృశింపకయుండ నీవు విష్ణుఁ బూటయిమ్ము నాకు,
నట్టులిత్తువేని యావలకరుదెంతు, లేకయున్న నిదియె నాకువసతి" ౪౮౬

వ॥ అనియిట్లు నొడువుటయుఁ బౌరాశర్యుండు ద్వారక కేఁగి సమాచారమంతయుఁ జక్రపాణికి నివేదించి తనగృహంబునకుఁ దోడ్కొనివచ్చినఁ దద్వాసుదేవుండు

ఆ॥ "మామకీనమైనమాయ నిన్ స్పృశియింపకుండఁ బూటవడితినోకుమార!
నాదుమాటయందు నమ్మకముంచి యీవలకురమ్ము, ముక్తివడయఁగలవు" ౪౯౮

వ॥ అని వాక్రుచ్చుటయుఁ గుక్షిస్థుండు తత్క్షణంబ వెలువడి దైత్యారికిని దలిదండ్రులకును జోతవెట్టి వనవాసంబునకుఁ బయనమైన వ్యాసుండిట్లనియె, ౪౯౯

ఆ॥ జాతకర్మముఖరసకలసంస్కారమ్ము లొనరుపఁగవలయు ఘనతనీకు
నాయనుంగుకొడుక! నీయింటనీవుండ కకట! యడవికేలయరిగెదయ్య" ౫౦౦

వ॥ అనవుడుఁ గుమారుండు ౫౦౧

క॥ వెనుకటి జన్మములందున ననఘా! సంస్కారశతము లైయున్నవి, యీ
ఘనసంస్కారంబులె కా నను సంసారార్ణవమ్మునకు నీడ్చు నలల్, ౫౦౨

వ॥ అనిన విని శ్రీకృష్ణుండిట్లనియె, ౫౦౩

కం॥ "శుకమువలెనీభవత్సుతుఁ డకలంకుఁడు పలుకుచుండె, నాహేతువునన్
శుకుఁడను పేరఁ బరంగెడునీఁక జగతిని యోగవిద్య నెంతయుఁగృతిమై, ౫౦౪

ఉ॥ ఈతఁడు మోహమాయల జయించినవాఁడు, స్వగేహమందు సం
ప్రీతివసింపఁ, డట్లగుటఁ బృథ్వ్యమరేంద్ర! యథేచ్ఛ నేగుఁగా,
కీతనిపుట్టువున్ గుఱిచి యెంతయుఁ బ్రేమమునుంపఁబోకు, నీ
పైతృకమైన యాఋణము పాసె సుతాస్యముఁ జూచుమాత్రనే" ౫౦౫

వ॥ అని యిట్లు చెప్పి హృషీకేశుండు వెడలిపోవుటయుఁ బుత్రుం గాంచి వ్యాసుండు ౫౦౬

శా॥ "గార్హస్థ్యంబుననుండకున్నఁ బితృవాక్యంబుం బ్రహోషింపరా,
దర్హంబైనతదుక్తి చేయక యెవం డజ్ఞానసంయుక్తతన్
గర్హించుంగడు వాఁడు దుర్గతిఁబడుం గాఁబట్టి యోపట్టి! నీ
దుర్హేత్వోఘము గట్టిపెట్టి చనకెందున్ మామకీనాజ్ఞచే" ౫౦౭

వ॥ అనుటయు శుకుండిట్లనియె, ౫౦౮

ఉ॥ "ఎట్టిపు డేను నీకు జనియించినవాఁడనో యోగిచంద్ర! నా
కట్లుజనించియుండితివి యన్యభవంబుననీవు, నీకున
ప్పట్లను నేనుగూడఁ బితృపాదుఁడ, నీనుడినాకుఁగార్యమై
నట్లు మదుక్తి నీకును సమాచరణీయము ధర్మమైనచోన్, ౫౦౯

కం॥ కానఁ దపోవనమునకుఁ బ్రయాణంబొనరించు నాకు నడ్డము చెప్పం
గా నీవు ప్రయత్నింపకు మౌనీశ! సదావిరచ్యమాణసుకోశా!" ౫౧౦

వ॥ అని యిట్లు వ్రాక్రుచ్చుటయు వెండియు వ్యాసుండు ౫౧౧

కం॥ "పుణ్యము లెన్నియో యొనరించియున్న నె బ్రాహ్మణునియింట నుదయించునరుం,
డున్నతి నట శ్రుతిసంస్క్రియలన్నియు జరుపుకొని ముక్తినందును గానన్" ౫౧౨

వ॥ అనినవిని శుకుండు మఱియు నిట్లనియె, ౫౧౩

ఆ॥ "జ్ఞానిగాక యుత్తసంస్కారములతోనె పూరుషుండు ముక్తిపొందునెడల
వ్రతముఁబూనినట్టి పాషండజనమెల్ల ముక్తినొంది బిట్టుమురియఁగలదు" ౫౧౪

వ॥ నావుడు వ్యాసుండు ౫౧౫

సీ॥ "ఉపనీతుఁడై విప్రుఁ డుచ్ఛైస్స్వనంబుతో స్వాధ్యాయపాఠంబు జరుపవలయు,
నటుమీఁదటను గృహస్థాశ్రమమునుంబూని దయతోడ నతిథులం దనుపవలయు,
నంత వానప్రస్థుఁడై ఘోరతపముండి యణిమాదిసిద్ధుల నందవలయుఁ,
బదపడి ముండియై బ్రహ్మవస్తు వెఱింగి జనులకు సద్బోధ సలుపవలయు,
నిట్లు క్రమక్రమముగ నెల్లయాశ్రమముల ధర్మములనుగూడఁ దప్పకుండ
నడపఁగలిగినట్టి నరుఁడె మోక్షంబును బొందుఁగాని యొరులుపొందఁగలరె" ౫౧౬

వ॥ అనుటయు మఱియు శుకుండిట్లనియె, ౫౧౭

సీ॥ బ్రహ్మచర్యమున నిర్వాణంబుగలుగుచో లలి నపుంసకులకుం గలుగవలయు,
నలగృహస్థుఁడు ముక్తుఁడగుచో జగంబెల్ల భవబంధమున వీడఁబడఁగవలయు,
వనవర్తులకు నపవర్గంబు దొరకుచో దుష్టసత్త్వములకు దొరకవలయు,
సన్యాసులకు మోక్షసామ్రాజ్యమబ్బుచో నతిదరిద్రులకును నబ్బవలయుఁ,
గాన బ్రహ్మచర్యగార్హస్థ్యవనవాససన్యసనము లెట్లు సాధకంబు
లగును మోక్షమునకు నవనీసురశ్రేష్ఠ! నిజయశోధవళితనిఖిలకాష్ఠ! ౫౧౮

వ॥ అని యిట్లు వ్రాక్రుచ్చుటయు మరలఁ బారాశర్యుండు ౫౧౯

కం॥ "రెండవయాశ్రమమందున నుండుచు సత్సరణినరుగు నుర్వీప్రజకున్
దండిగ నిహ్యహపరములు రెండును గిర్తించె మనువు సృష్ట్యాది సుతా!"

వ॥ అని పలుకుటయు శుకుండు వెండియు నిట్లనియె. ౫౨౧

కం॥ "గృహకారాగారంబున బహుబాంధవబంధనముల బద్ధంబగుచున్
సహమోహరాగమగుప్రజ కహహా! సత్సరణినరుగ నగునో కో యరయన్ ౫౨౨

వ॥ అని యిట్లు వ్రాక్రుచ్చుటయు సాత్యవతేయుండు వెండియు ౫౨౩

ఉ॥ “ కష్టము సార్వకాలమును గాననభూములనున్కి పుత్రకా !
కష్టమె కాక దేవపితృకర్మములెవ్వియు సాఁగనేర, వీ
నష్టికిఁగుందుకంటె సదనంబుననుండి సుఖంబుగానె యా
త్మేష్టము చింతచేసికొను టెంతయు మంచిపథంబుగాదొకో” ౫౨౪
వ॥ అనినవిని శుకుండిట్లనియె, ౫౨౫
ఉ॥ ‘ భావమునం బరాత్పరుని భావనసేయుచునుండునట్టి స
ద్భావులకుఀ సకాలమునఁ బ్రాప్తములౌను దపఃఫలంబు, లే
భావనలేక గేహమునవర్తిలువారికి సజ్జనావనం
బేవిడిఁ గానఁగాఁబడ దిదే యనుభావ్యఫలంబు వారికిఀ’ ౫౨౬
వ॥ నావుడు వ్యాసుండు ౫౨౭
ఆ॥ “ తనదునింటిలోనఁ దానుండుననుసదా ధనముఁగూడఁబెట్టి దయ దరిద్ర
తతికి నింతపెట్టి తానింత తినియెడి గృహియె సుఖముఁగాంచు నిహపరముల, ౫౨౮
వ॥ అనుటయు శుకుండు మఱియు నిట్లనియె, ౫౨౯
తే॥ “ దైవవశమునఁజేసి చంద్రమువలనఁ దాపముజనించు, వీతిహోత్రంబువలనఁ
గలుగుశీతము, ధనపరిగ్రహమువలన సౌఖ్యమును లేకపోవు నోసంయమీంద్ర ”
వ॥ అనినవిని పారాశర్యుండు వెండియు ౫౩౦
కం॥ “ బలుపున్నెంబులచేతనె యిల దుర్లభమైనయట్టి యీనరదేహం
బొలయు, నదిగలుగుపై నెది గలుగకయుండును గృహస్థు కాఁగల్గినచో
వ॥ అనివచించుటయు మఱియు శుకదేవుండిట్లనియె, ౫౩౩
తే॥ “ జనుఁడు జనియించినప్పుడు జ్ఞానయుక్తుఁడగుచునున్నను గృహమేధియైనవెన్క
దారపుత్రాదులంగూడి తానుబడు నవస్థఁగనుగొన నయ్యది వాసిపోవు” ౫౩౪
వ॥ మఱియుఁ బరాశరసూనుండు ౫౩౫
ఉ॥ బూడిదలోపలంబడి ప్రమోదమునం బొరలాడునట్టి యా
గాడిదపిల్లకోమలత గన్గొనువారికె ప్రీతిపుట్టఁగా
బూడిదబుస్సనాకృతిని బొల్చుచు నాడుచుఁ బాడుచుఀ సదా
కూడఁజరించునర్భకుని క్రొన్నుడి బిట్టుముదంబుగూర్పదే ” ౫౩౬
వ॥ అనవుడు శుకుండు మఱియునిట్లనియె ౫౩౭
కం॥ “దుమ్మునఁబడిపొరలాడుచుఁ గమ్మగఁబొకు్కచు నశుద్ధికరుఁడగుబాలుఀ
రమ్మని యెద్దరుఁజేఁజి ముదమ్మునఁబడువాఁడు మూర్ఖతముఁడనవలదే”
వ॥ నావుడు సాత్యవతేయుండు ౫౩౮

కం॥ "పున్నామంబగు నరకం బున్నది యమపట్టణమున నొక్కటిభయదం,
బన్నరకంబునఁ గూలు సమున్నతిఁజెడి పుత్రహీనుఁ డో తనుజాతా !" ౫౪౦
వ॥ అనివచించుటయు శుకుండు వెండియు నిట్లనియె, ౫౪౧
తే॥ "పుత్రువలననె స్వర్గంబుపొందు నెడల శునకములు శలభంబులు సూకరములు
నన్నియుం బొందవలయు సంయమివరేణ్య! యింక మానుష్యుఁ డేమి హెచ్చుగలఁడు
వ॥ అనినవిని వ్యాసుండు వెండియు ౫౪౩
కం॥ పుత్రుఁడు పితరులబుణమను పౌత్రుఁడు వేలుపుల బుణము ప్రభవించు నహో
రాత్రులనె తీరిచెదరు ప్రపౌత్రుఁడు స్వర్లోకమునకుఁ బంపును మనుజున్
వ॥ అని వక్కాణించుడు శుకుండు వెండియు నిట్లనియె, ౫౪౫
ఆ॥ గద్దగూడఁ జాల కాలంబు జీవించుఁ, బిల్లలను మఱెన్ని పెట్టి పెంచు,
నదియుఁ దాను మోక్షమార్జింపఁగల దొకో యబ్ధిమేఖలామరాగ్రగణ్య ! ౫౪౬
వ॥ అని వారుచ్చి వనమ్మునకుఁ జనుటయు ౫౪౭

—• వ్యాసునకు వటికయందుఁ గపింజలుఁడు పుట్టుట •—

ఆ॥ ఇట్లు తనతనూజుఁ డింటిపై నిస్పృహుఁడగుటయెఱిఁగి పింజలాభిధాన
కనులనిండ నీరుగమ్మ నేడ్చుచు వ్యాసబుషివరేణ్యుతోడ నిట్టులనియె ౫౪౮
కం॥ "పుత్రునిబడయుటకై నే గాత్రము శోషింపఁజేసి కావింతుఁదపం,
బాత్రిణయను మెప్పింతు, ధరిత్రీసురవర ! యనుజ్ఞ కృపసేయఁగదే" ౫౪౯
వ॥ అని తననిశ్చయంబుఁ జెప్పి తదనుజ్ఞవడసి హాటకేశ్వరంబునకరుగుదెంచి శంక
రుం బ్రతిష్ఠించి తదగ్రంబున నిర్మలోదకంబును విస్తీర్ణంబును నైన యొకవాపిం ద్రవ్వించి
తపంబుండి భగవంతుండగు త్రిపురాంతకుండు సంతుష్టుండై వరంబడుగుమన ౫౫౦
తే॥ 'జననముద్ధరించు సౌశీల్యమును నస్మదీయహృదయహృద్విధేయతయును
గలిగి లలిఁజెలంగఁగలిగిన సుకుమారు నొకకుమారు నొసఁగు మోగిరీశ' ! ౫౫౧
వ॥ అని యిట్లు ప్రార్థించుటయు శంకరుండు ౫౫౨
మ॥ 'కలుగున్ నీకు నభీష్టుఁడైన సుతుఁడో కల్యాణి ! వేఱొక్కతో
య్యలియైనం బ్రతిశుక్లపంచమిని నొక్కబ్దంబు త్వన్నిర్మితో
జ్జ్వలవాపీసలిలాభిషిక్తయయి యుష్మత్స్థాపితాస్మద్విని
ర్మలలింగార్చన సేసె నేనియు సుపుత్రప్రాప్తియౌ రూఢిగన్' ౫౫౩
వ॥ అని యంతర్ధానంబుఁ జెందె వ్యాసుని వలనఁ బింజల కపింజలుం గనియె,
నతండు హాటకేశ్వరంబునఁ గేలీశ్వరిం బ్రతిష్ఠించి యారాధించె" ననిన విని బుషు
లిట్లనిరి,

సహాయులు.

౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝ్జల రంగయ్యగారు, నర్సారావుపేట
౭ నారాయణరావుగారు, దాతారుపల్లె
౮ బేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట
౯ రాచూరి సుబ్బయ్యగారు – (శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి)
౧౦ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు – ముసలాపురం
౧౧ దండు గుండేరావుగారు, కరణము – ...
౧౨ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు – ...
౧౩ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౧౪ సిల్లలమఱ్ఱి సోమయాజులుగారు, తహశీలుదారు, గురజాల
౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల
౧౬ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి
౧౭ నరసింహస్వామివారు, యాదగిరి
౧౮ బీరకాయల రామారావుగారు, రాయగిరి
౧౯ పాలపర్తి గోపాలకృష్ణయ్యగారు, బెజవాడ
౨౦ జూలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు
౨౧ తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.
౨౨ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౨౩ నార్నెపాటి వెంకటసుబ్బారావుగారు, నల్లపల్లి
౨౪ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ఆక్టింగు కరణం, పాపయపాలెము
౨౫ చిక్కరాజు మట్టుపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి
౨౬ కవులూరి నరసింహారావుగారు, ఈలప్రోలు
౨౭ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్స్పెక్టరు, ప్రత్తిపాడు
౨౮ నడింపల్లి నరశింహారావుగారు, జిల్లా రిజిష్ట్రరాఫీసు, గుంటూరు
౨౯ రాచకొండ వెంకటరామయ్యగారు,యెనమదల
౩౦ నారపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు – తిమ్మవరం
౩౧ కప్పగంతు సుబ్బారావుగారు – పోలీసుసబిన్స్పెక్టరు – పిడుగురాళ్ళ
౩౨ మండ చినవెంకయ్యగారు, దండమూడి.
౩౩ శ్యామాపంతులగోపాలరావుగారు-బందోబస్తుమొహతెమీన్-వరంగల్లు
౩౪ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యులఅయ్యవార్లంగారు-శాతాపురం
౩౫ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం
౩౬ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం
౩౭ తాళ్ళవెలిమె లింగన్నమొకద్దంగారు-గడిపెద్దాపురం
౩౮ కిషన్‌రావుగారు-పట్వారి-తాళ్ళపల్లి

అభినవసరస్వతి.

పత్రికాధిపతి: — జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	ఆళ్వారాచార్యవిజయము	...	0	4	0
2	కరిణీకోద్ధారిణి [పూ॥ వీరభద్రకవి]	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కంసవధ నాటకము	...	0	8	0
5	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
7	నీతిగీతలు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
9	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
11	సంగదోషము	...	0	3	0
12	పుళిందావివాహము (పత్రికాధిపతి)	...	0	4	0
13	వత్సలనీతిశతకము	...	0	1	0
14	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి)	...	0	4	0
15	లక్ష్మీవిలాసము (రాయసము వెంకటపతి)	...	0	4	0
16	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
17	పశ్యాంపుశ్యాం	...	0	2	0
18	పశ్యశబ్దవిచారము	...	0	2	0
19	పురశ్చరణము	...	0	2	0
20	శంతనురాజచరిత్ర	...	0	14	0
21	వర్ణవ్యవస్థ	...	0	4	0
22	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
23	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
24	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	0	1	0
25	నూతనసంహిత-ఆంధ్రము	...	2	0	0
26	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
27	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
28	భారతీయప్రబోధము (పిసుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము,
జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరుజిల్లా.